నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 16, నవంబర్ 2023 పేజీలు - 8

# వట్టే జానయ్య గెలుపుకై పాదయాత్ర



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం పార్టీ యువత మండలంలోని సింగారెడ్డిపాలెం, అనంతారం, దోసపహాడ్, నాగులపహాడ్ గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్రను జిల్లా బీఎస్పీ నాయకులు అశోక్ రెడ్డి

మిగతా 2లో

# సైదన్న ప్రచారానికి బ్రహ్మరథం





నేరుడుచర్ల మేజర్‌న్యూస్ ః హుజూర్‌నగర్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అసెంబ్లీ నామినేషన్ అనంతరం బుధవారం నాడు అధికారికంగా నియోజకవర్గంలో ప్రచారాన్ని మండలంలోని చిల్లేపల్లి మూసివద్ద పూజలు నిర్వహించి చిల్లేపల్లి నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లలో జరగని అభివృద్ధి చేసి చూపించిన తర్వాతే ఓటు అడుగుతున్నామని,గతంలో ఎవరూ చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమం అన్ని వర్గాల ప్రజలకు అందేలా చూసామని అన్నారు. రైతుల కోసం లిఫ్ట్ ఇరిగేషన్లు, చెక్ డ్యాములు మంజూరు చేయించామని, చిల్లపల్లి మూసీ నది ద్వారా రైతుల కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు, రైతులకు రైతుబంధు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు, మంజూరు చేయడంతో పాటు, రేషన్ ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తామన్నారు. మళ్లీ బిఆర్‌ఎస్ ను గెలిపిస్తే పెన్షన్లు, రైతుబంధు లను పెంచడంతోపాటు ప్రతి తెల్ల రేషన్ కార్డు దారుకలు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దు అని మనకి కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి అని, కాంగ్రెస్‌లో అందరూ ముఖ్యమంతులు అని రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచే అవకాశం లేదని, ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని, 40 ఏళ్లలో చేయలేని అభివృద్ధి హుజూర్నగర్ నియోజకవర్గంలో చేసి చూపించాలని మరొక్కసారి నన్ను గెలిపిస్తే హుజూర్నగర్ సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు శంకరమ్మ మాట్లాడుతూ .. కారు సారు మళ్లీ మనదే సర్ కారు అని కాంగ్రెస్లోల మన పార్టీ వర్గాలు అభివృద్ధి మన ఎజెండా అని సైదిరెడ్డిని మళ్లీ గెలిపిస్తే హుజూర్‌నగర్ నియోజకవర్గానికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. గతంలో 43 వేల పైచిలుకు ఓట్ల ఆదిత్యం ఇచ్చిన మీరు ఈసారి 60 వేల ఓట్ల ఆదిత్యాన్ని సైదిరెడ్డికి అందించి కెసిఆర్ కి కానుకగా ఇవ్వాలని కోరారు. మొదటి రోజు ప్రచారంలో భాగంగా చిల్లేపల్లిలో ప్రారంభమై మండలంలోని చింతకుంట్ల, బూరుగుల తండా, సోమవారం, దాసారం, ముకుందాపురం, కల్లూరు, పెంచికల్ దిన, మేడారం, బక్కయ్య గూడె, ఫతేపురం, వైకుంఠపురం,జానలదిన్నె గ్రామాలలో ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జిన్నా రెడ్డి శ్రీనివాసరెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, పిఎసిఎస్ చైర్మన్‌లు గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

# బిజీ..బిజీ....

## ఊపందుకున్న ప్రచారాలు

## విరామం లేకుండా ఊరూరా తిరుగుతున్న అభ్యర్థులు

## పల్లెల్లో దీపావళిని మరిపిస్తున్న సందడి

## పగలే బాంబుల మోత.. మైకుల హోరు


## అగ్రనేతల రాక... ఓటర్లకు కాక

## బహిరంగ సభలకు పోటాపోటీగా జన సమీకరణ

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఎన్నికల్లో నామనేషన్ వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు బిజీ...బిజీగా గడుపుతున్నారు. ప్రధాన పార్టీలు ఉదయం మొదలు ఊరు వాడా తిరుగుతూ ప్రచారం ఉధృతం చేస్తున్నారు. గ్రామాలలో ప్రచార వేడిని పుట్టిస్తున్నారు. వారిని అనుసరిస్తున్న అనుచరులు గ్రామాల్లోకి వెళ్లి దీపావళిని గుర్తుకు చేస్తున్నారు. బాంబుల మోతలతో వాతావరణాన్ని వేడెక్కిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం జోరందుకుంది. నామినేషన్ల పరిశీలన ఈ రోజుతో ఉపసంహరణ కూడా ముగియడంతో ప్రచారాన్ని పూర్తి స్తాయిలో మొదలు పెట్టారు. ఉదయం 6 గంటలకే రెడీ అవుతూ ఎక్కడివారిక్కడ ప్రచారాల్లో మునిగిపోతున్నారు. ముందుగా రూపొందించుకున్న ప్రణాళిక ప్రకారం గ్రామాలు తిరుగుతూ తమకే ఓటు వేయమని ప్రచారం చేస్తున్నారు. ప్రచారాలు ఊపందుకోవడంతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. ఆయా పార్టీల కార్యకర్తలు బాంబులు కాలుస్తూ, మహిళలు బోనాలతో,హారతులతో స్వాగతం పలుకుతూ దీపావళిని మరిపిస్తున్నారు. రోజు మూడు, నాలుగు పార్టీల నుంచి అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు బంధవులతో గ్రామాలకు వస్తుండడంతో పల్లెల్లో ప్రతి రోజు పండుగే నన్న వాతావరణం కనిపిస్తుంది. అభ్యర్థులు, శ్రేణులు ఉదయం లేచింది మొదలు ప్రచారాల్లో మునిగితేలుతున్నారు. ముందుగా అనుకున్న మేరకు ఎవరు ఎక్కడికి వెళ్లాలి, రోడ్డు మ్యాప్ తో తమ ప్రచారాలను చేస్తున్నారు. రాత్రి పది గంటలకు ప్రచారాలు ముగిసిన అర్ధరాత్రి మండల నాయకులతో చర్చలు జరపడం పార్టీ పరిస్థితులపై వాకబు చేయడం, వంటి వాటితో గడిపేస్తూ అసలు ఎప్పుడు ఇంటికి చేరుతారో తెలియని పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రధాన పార్టీలు అగ్ర నేతలతో ప్రజా దీవెన ఆశీర్వాద సభలు తదితర కార్యక్రమాలను నిర్వహిస్తు ఓటర్లను

# హుజూర్‌నగర్‌లో బిజెపి ఎదురీత ?





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ః హుజూర్నగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎదురీత తప్పని పరిస్థితి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ప్రతిష్టాత్మకంగా రాష్ట్రాన్ని చేజిక్కించుకోవాలన్న ఉత్సాహం తో తెలంగాణలో శక్తులు అడ్డుతున్నప్పటికీ హుజూర్నగర్ నియోజకవర్గంలో మాత్రం ఉన్న నాయకులే పక్కదారి పడుతుండడంతో ఎన్నికల ప్రచారంలో ఎదురీత తప్పడం లేదు. నేరేడుచర్ల ప్రాంతానికి చెందిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షురాలు అనూహ్యంగా పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరి ఊహించని రీతిలో టికెట్ సాధించినప్పటికీ స్థానికంగా ఉన్న బిజెపి నాయకుల సంపూర్ణ సహకారం లేకపోగా ముఖ్య నేతైన గట్టు శ్రీకాంత్ రెడ్డి, కొనతం లచ్చిరెడ్డి ఎంతో కాలంగా బిజెపిని నమ్ముకున్న అనేకమంది కార్యకర్తలు ఒక్కొక్కరుగా పార్టీని వీడి ఇతర పార్టీలో చేరుతుండడం, ఆశించిన రీతిలో ప్రజలలో స్పందన లేకపోవడం అందరినీ కలుపుకుపోవడం లేదన్న ఆరోపణలు ఉండడం తో పార్టీ ఓటు బ్యాంకు కష్టమే అని, ఇలానే కొనసాగితే గతంలో వచ్చిన ఓట్లు కూడా వచ్చే అవకాశం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఎన్నికలకు కేవలం 14 రోజులు మాత్రమే సమయం ఉండడంతో అభ్యర్థి చెల్లా శ్రీలత రెడ్డి సర్వశక్తులు పడుతున్నప్పటికీ చేసే ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాలి మరి.

# సిరిపురంలో బిఎస్పీలో చేరికలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఓట్లు మాయి సీట్లు మాయి నినాదంతో బహుజన్ సమాజ్ పార్టీలోకి సిరిపురం గ్రామస్తులు బహుజనుల ఐక్యత కోసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగు జాడల్లో నడవడానికి నడుస్తామని, బిఎస్పీ నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని అన్నారు. మేడి ప్రియదర్శి ఆధ్వర్యంలో బిఎస్పీ పార్టీలోకి సిరిపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 మంది బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆమె వారికి పార్టీ కండువాలు కప్పి

మిగతా 2లో

# కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలం కోతులారం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీకీ చెందిన పలువురు బిజెపి పార్టీకి రాజీనామా చేసి బుదవారం మునుగోడు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బి ఆర్‌ఎస్ పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిలో బిజెపి పార్టీ యువజన అధ్యక్షుడు కందుల సురేష్, మాజీ వార్డు సభ్యులు బంగారు మల్లేష్, భైరోజు వెంకటసాయి, భీమనపల్లి నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోతులారం గ్రామ సర్పంచ్ పారిజాత సత్యనారాయణ, బిఆర్‌ఎస్ మునుగోడు నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి బంగారు రవి, కోతులారం బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జాజుల నర్సింహ, కార్యదర్శి కందుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### తప్పతాగి హైదరాబాద్‌లో పండేటోడు

# మళ్ళీ నల్గొండను ఆగం చేసేందుకు వస్తుండు





నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : తప్పతాగి జూబ్లీహిల్స్‌లో పండేటోడు నల్గొండకు ఏం చేస్తాడు డబ్బు సంచులతో వస్తుండూ ఈసారి నల్గొండకే రాకుండా డిపాజిట్ లేకుండా ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. కమీషన్ల రెడ్డిని కలవాలంటే రెండు మూడు వేలు ఖర్చు పెట్టి హైదరాబాద్ పోయినా దొరకడు. నా ఇల్లు నల్గొండలోనే... 360 రోజులు నా ఇంటి తలుపులు తీసే ఉంటాయి. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నాను.. మళ్ళీ ఉంటాను... కనగల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కంచర్ల మాట్లాడుతూ స్కీములంటూ స్కాంలు చేసే దొంగలను తరిమికొట్టాలని అన్నారు. రైతులకు 3 గంటల కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ బుడ్డరఖాన్ రేవంత్ రెడ్డి అంటున్నారు. ఇటువంటి వాళ్ళను తరిమికొట్టాలి. ధరణి వ్యవస్థ తొలగించి దళారి వ్యవస్థను పెంచడమే స్కాంగ్రెస్ ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ రాజ్యంలో చీకటిమయమే ఉండేదని. అందుకే ప్రజలను మోసం చేసి కమీషన్ల డబ్బుతో పొట్టలు నింపుకున్నారని ఎద్దేవా చేశారు. సుక్క, ముక్క, నోటుకు మోసపోతే 60 నెలలు గోసపడాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోన రవీందర్ రావు, మండల ఇంఛార్జి కటికం సత్తయ్య గౌడ్, సింగిల్ విండో ఛైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోతి శ్రీనివాస్, ఎంపీపీ కలీంపాషా, వైస్ ఎంపీపీ శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హనుమంత్ నాయక్ , మండల అధ్యక్షుడు ఐతగోని యాదయ్య, జడ్పీటీసీ చిట్లం వెంకటేశం, ఎంపీటీసీలు తలారి జగాల్, కర్నాటి పద్మ శ్రీనివాస్, సర్పంచులు కరుణశ్రీ రవీందర్, పులకరం మారమ్మ యాదయ్య, బండమీది రాము, గుండెబోయిన రామలచ్చయ్య, పగిల్ల యాదయ్య, నర్సిరెడ్డి, కారింగుల పార్వతమ్మ, జానయ్య, డాక్టర్ చెరుకు సుహాస్, మండల, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌లు పరిశీలించిన ఎన్నికల అధికారులు



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 54, 55, 56 పోలింగ్ బూత్‌లను మరియు చౌళ్ళరామరం గ్రామంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 52, 53 పోలింగ్ బూత్‌లను ఎలక్షన్స్ జనరల్ అబ్జర్వర్ బాలకిషన్ ముండా (ఐఏఎస్) అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ బూత్‌లలోని మౌళిక వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీవో పేమలత, ఎస్ఐ నాగరాజు ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య వినోబాభావే వర్ధంతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదానోద్యమానికి నాంది పలికిన ఆచార్య వినోబాభావే 41వ వర్ధంతిని బుధవారం ఆచార్య వినోబాభావే సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టూరిజం పార్క్ లోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షుడు కొయ్యడ నరసింహ గౌడ్ మాట్లాడుతూ ఆచార్య వినోబాభావే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వినోబా భావే సేవాసమితి ప్రధాన కార్యదర్శి వేషాల మురళి, చింతకింది యాదగిరి, పెండం కృష్ణ, కాశీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ అధిష్ఠానం ఆలోచన విధానానికి అనుగుణంగా

# అసెంబ్లీ ఎన్నికలలో వ్యవరిస్తాం

### టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : టీడీపీ అధిష్టానం ఆలోచన విధానాకి అనుగుణంగా అసెంబ్లీ ఎన్నికలలో వ్యవరిస్తామని టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ తెలిపారు. చౌటుప్పల్ టీడీపీ కార్యాలయంలో టీడీపీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవ్వరికి మద్దతు ఇవ్వాలనే దానిపై ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని చేప్పారు.తెలంగాణా ప్రజలు టీడీపిని కోరుకుంటూన్నప్పటికి చంద్రబాబు పై అక్రమ కేసు పెట్టి 53 రోజులు జైల్లో పెట్టడం తో పాటు కొన్ని ప్రత్యేక పరిస్థితిల రీత్యా టీడీపీ దూరంగా ఉన్న విషయాన్ని గమనించాలని అన్నారు. చంద్రబాబు జైలుకు వెళితే రాష్టంలో లక్ష్మల మంది రోడ్ల మీదికి వచ్చి టీడీపీకి బాబుకు మద్దతు తెలిపారని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అనుగుణంగా టీడీపీ పనిచేస్తుందని చెప్పారు. పేదలకు వేదకైనా టీడీపిని కష్ట కాలంలో కాపాడుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండీ హన్ను, బడుగు లక్ష్మయ్య, సిలువేరు నరసింహ, నెట్టు శ్రీకాంత్.నల్ల పర్వతాలు, బి.మల్లారెడ్డి, మారగోని అశోక్, తడ్కా కోటేశ్వర్, ఎండీ వహిద్, సుంకరి జంగయ్య, తొర్పునూరి శ్రీను, సోమ్లా నాయక్ ఉన్నారు.

# వట్టే జానయ్య గెలుపుకై పాదయాత్ర

(మొదటిపేజీ తరువాయి)

జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా బిఎస్పి నాయకులు ఆవుల అంజయ్య మాట్లాడుతూ యువకులు ఉత్తేజంతో ప్రతి గడపగడపకు ఏనుగు గుర్తును పరిచయం చేయాలని, భారీ మెజార్టీతో ఏనుగు గుర్తుకు ఓట్ వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భీంపంగి నాగరాజు, నకిరేకంటి వెంకన్న, లక్కపాక సైదులు, మాజీ ఎంపీటీసీ మట్టపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మున్నా వెంకన్న, ఎల్ఐసి శ్రీనివాస్, పాల వెంకన్న, పేర్ల రాంబాబు, ఒగ్గు కిరణ్ వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# బిజీ..బిజీ....

(మొదటిపేజీ తరువాయి)

చైతన్యవంతం చేస్తున్నారు. అదే విధంగా ప్రధాన రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం కావడంతో ఎక్కడ ఒక్క సీటు చేజారకుండా వ్యూహాత్మకంగా బహిరంగ సభల్లో కీలకనేతలు పాల్గొని ఓటర్లను అభ్యర్థిస్తు తమ అభ్యర్థులను గెలిసించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అభ్యర్థుల సతీమణులు సైతం గడపగడపకు తిరుగుతూ ఓట్లు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రచారాన్ని హోరెత్తించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మూడవసారి అధికారంలోకి రావాలని చూస్తుండగా, కాంగ్రెస్ ఎలాగైనా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారంటీ పథకాలు అగ్రనేతలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. బిజెపి కూడా తామే అధికారంలోకి వచ్చేదని ప్రధాని మోదీ పాలనను ప్రజలు అంగీకరిస్తున్నారని అందుకు ఈ సారి తెలంగాణలో మేమే అధికారంలోకి వస్తామని ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఏదేమైనప్పటికి ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచార హోరులో బిజీ...బిజీగా గడుపుతున్నారు.

# సిరిపురంలో బిఎస్పీలో చేరికలు

(మొదటిపేజీ తరువాయి)

బిఎస్పీలోకి ఆహ్వానించారు. నాయకులు పోలెపాక అంజయ్య, గాదె రమేష్, గాదె కృష్ణ, గాదె వసంత్, మూటపురం శేఖర్, మూటపురం ప్రకాష్ బిఎస్పీ చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు కాకి ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, ఉపాధ్యక్షులు పావురాల నరసింహ యాదవ్, బిఎస్పీ మండల అధ్యక్షులు మేడి సంతోష్, ఉపాధ్యక్షులు గూని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, మహిళా కార్యదర్శి బందెల అనిత తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి, కూతురు ఇంటింటి ప్రచారం



నల్లగొండ, మేజర్‌న్యూస్ : పేద ప్రజల కోసం నిరంతరం తపించే నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి సబిత వెంకట్ రెడ్డి కోరారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం నలగొండ పట్టణం 33, 34 వార్డులలోని న్యూ తిరుమల నగర్, మీర్బాగ్ కాలనీ, వీటి కాలనీలలో కూతురు శ్రీనిధితో కలిసి ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ఆరు గ్యారంటీ స్కీం కరపత్రాలు అందజేస్తూ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం ఆమర నిరాహార దీక్ష, తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని అన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న హయాంలో నల్గొండ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశాడని అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీములతో రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె అన్నారు. మరోసారి కోమటిరెడ్డి గెలిపిస్తే నల్లగొండలో అన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని, పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. నియోజకవర్గ ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, అబ్బగోని కవిత, గుమ్మల జానకి, కేసాని కవిత,ఎగ్గడి సుజాత, అబ్బగోని కవిత, బీరం స్వాతి, వంగాల సుమతి, జూలకంటి స్వాతి, మాధవి, జ్యోతి, రేగట్ట లింగస్వామి, ఊట్కూరి యాదగిరిరెడ్డి, అలుగుబెల్లి వెంకటరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎం.విక్రమ్, శేఖర్ రెడ్డి కృష్ణ లవ కుమార్ అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాదరి గెలుపు కోసం గాదరి కమల ఇంటింటా ప్రచారం

## – అభివృద్ధికి మరోసారి పట్టం కట్టండి

## – ఎమ్మెల్యే సతీమణి గాదరి కమల



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : అభివృద్ధి సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కూమార్ సతీమణి గాదరి కమల అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అడ్డగూడూరు మండలకేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ బొట్టుపెట్టి కారుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు ప్రచారం నిర్వహించారు. ముచ్చటగా మూడో సారి గాదరి కిశోర్‌కూమార్‌ను ఆత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, జడ్పిటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, మాజీ ఎంపీపీ లక్ష్మీపురుషోత్తం, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మహేందర్‌నాథ్, మండల ప్రదాన కార్యదర్శి మంజూలసత్యంగౌడ్, సర్పంచ్‌లు బాలెంల త్రివేణి, వెంపల్ల రజిత, బోడ సుభద్ర, ఎంపీటీ ఉపేంద్ర, ఉపసర్పంచ్ రణధీర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దేవగిరి నాయకులు జనార్ధన్‌రెడ్డి, శ్రీశైలం, బాలరాజు, పురుషోత్తం, బాబుమహజన్, సాగర్, రమేష్, నరేందర్, అరవింద్, ప్రవీణ్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మహిళలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ తుమ్మల వెంకట్‌రెడ్డి, మండల కేంద్రానికి చెందిన బైరెడ్డి అనంత రెడ్డి, గోవిందపురం గ్రామాలనికి చెందిన సీపీఐ నాయకులు పసల జైపాల్ బుధవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సదర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతూ తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలు గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

# మందుల సామేలు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని గాంధీ నగర్‌లోని పెద్ద మైసమ్మ ఆలయంలో తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలు గెలుపును ఆకాంక్షిస్తు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం మండ కేంద్రంలోని 4,5 వార్డులలో ప్రచారంను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి కంచర్ల యాదగిరిరెడ్డి ప్రారంబంఇచారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి సోనియమ్మ ప్రవేశపెట్టిన "ఆరు గ్యారంటి"పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సారి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెల్పారు. అందుకే తుంగతుర్తి నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మందుల సామేలును గెలుపించుకోవాలని కోరారు. ఆదేవిదంగా మండల పరిదిలోని ముశిపట్ల గ్రామములో కూడ ప్రచారంను నిర్వహించారు. ఇంటింటికి డోర్ స్టిక్కర్లను అందించారు. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ,పైళ్ల సోమిరెడ్డి, రామచంద్రు,మందుల సురేష్,అంజయ్య తదితరులు పాల్గోన్నారు.

# భువనగిరిలో పైళ్ల శేఖర్ రెడ్డి బంపర్ మెజార్టీతో గెలుపు ఖాయం

## కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని రాబందులకు అప్పగించొద్దు

## ఉద్యమకారులందరు ఏకం కావాలి

## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్లా బాలకృష్ణా రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మళ్లీ బంపర్ మెజార్టీతో గెలవడం ఖాయమని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్లా బాలకృష్ణా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన వివిధ పార్టీ కార్యకర్తలు జిట్లా సమక్షలంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిట్లా మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు,ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణను మళ్ళి రాబందుల చేతికి అప్పగించ వద్దని అన్నారు. 14 సంవత్సరాలు వనవాసం చేశానని తిరిగి సొంత ఇంటికి వచ్చానని బీఆర్‌ఎస్ గెలుపుకోసం పని చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే పైళ్ల భువనగిరి ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేశారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఎవ్వరు ఊహించని విధంగా రైతు బందు,రైతు బీమా,కళ్యాణలక్ష్మీ,ఆసరా పించన్లు తదితర సంక్షేమ పథకాలు పేదకు అండగా నిలిచాయని అన్నారు. రాబందుల నుండి రాష్ట్రాన్ని కాపాడలంటే ఉద్యమకారులు ఏకం కావలసిన సమయం అసన్నమైందని అన్నారు. కేసీఆర్ మూడో సారి అధికారంలోకి వస్తే సబ్బండ వర్గాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కలిసికట్టుగా ఉండి పైళ్ల శేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు,కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, చింతల లక్ష్మీనారాయణ,వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు జాన మల్లేష్,సామల ప్రవీణ్ రెడ్డి, జంగయ్య, లక్ష్మీనారాయణ, శివ, రాజేశ్వర్,రాకేష్,

# గూడూరు నారాయణ రెడ్డితోనే భువనగిరి అభివృద్ధి సాధ్యం

## మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



బీబీనగర్,మేజర్,న్యూస్ః భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని నెమరగోముల,మీది తండా,రాయరావుపేట. కియాపల్లి,జమీలపేట్ గ్రామాలలో బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూర మాట్లాడుతూ సీఎ కేసీఆర్ రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడని,కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న కేసీఆర్‌కు జరిగే ఎన్నికలో బుద్ధి చె బుతారని అన్నారు. గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ తనను ఆశీర్వదించి గెలిపిస్తే భువనగిరిలో ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30 వేల ఉద్యోగాలు కల్పిస్తానని అంతే కాకుండా ఇంకా 60వేల మందిని ఉపాధి దొరుకుతుందని అన్నారు. అంతే కాకుండా మూసి ప్రక్షళణ చేపడతానని, రద్రువెళి, సంగెం బ్రిడ్జిలను కట్టిస్తానని తెలిపారు. తన కు ఒక్క అవకాశం ఇచ్చి భువనగిరి అభివృద్ధికి తొడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి నార్ల నర్సింగ్ రావు, మండల అధ్యక్షుడు సురకంటి జంగా రెడ్డి,ప్రభాకర్, వినోద్, రాజేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# "ఆరు గ్యారంటి"పథకాలను ప్రజలకు వివరించిన కుంభం కీర్తి రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ఃఇటీవల కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణ పేద ప్రజలకు అండగా ఉండడం కోసం "ఆరు గ్యారంటి"గ్యారంటి పథకాలను ప్రకటించినది. అందులో భాగంగా భువనగిరి నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గెలుపు ఆకాంక్షించుతు,వారి కుమార్తె కీర్తి రెడ్డి భువనగిరి పట్టణంలోని 31వ వార్డులో ఇంటింటి ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా "ఆరు గ్యారంటి" పథకాలకు సంబందించిన అంశాలను ఇంటింటికి తిరిగి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా మాటలాడుతు గతంలో ఏ ప్రభుత్వం పేదలకు ఏలాంటి సంక్షేమ కార్యక్రమాలను అందించలేదని,అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని తెల్పారు. అధికారం ఉన్న లేకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డి నియోజక వర్గంలోని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉన్నారని,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి అని తెల్పారు. స్దానిక నాయకుడు అని,ప్రజలకు ఆందుబాటులో ఉండే వ్యక్తి అని, ఈ ఒక్క సారి కుంభంకు కాంగ్రెస్ పార్టీ గుర్తు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమములో పట్టణ నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గోన్నారు.

# తెలంగాణ ప్రజలలో మార్పుతో కాంగ్రెస్ పార్టీలో జోష్

## – కంకల కిష్టయ్య



వలిగొండ మేజర్‌న్యూస్ఃభువనగిరి నియోజక వర్గం స్దానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్దిగా కుంభం అనిల్ కుమార్‌రెడ్డి గెలుపే లక్ష్మంగా కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున్న ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో ఏ పార్టి అభ్యర్దికి కూడ ఇంత పెద్ద ఎత్తున్న ప్రచారం నిర్వహించిన ధాఖలాలు లేవు. నేడు 2 పర్యాయాలు బీఆర్‌ఎస్ ప్రభుత్వ అధికారంలో విసుగెత్తిన్న తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ,అందుకే స్దానిక వ్యక్తి కుంభంను ఏలాగైన గెలుపించుకోవాలని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారని పలువురు తెల్పారు. అధిష్టానం ప్రకటించిన "ఆరు గ్యారంటి"పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నారు. ప్రజల మార్పును గమనించిన కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంను ఉదృతం చేసారు. రాబోయోది కాంగ్రెస్ ప్రభుత్వం అని,గెలిచేది కాంగ్రెస్ అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అని ,కాంగ్రెస్‌తో పేదల బ్రతుకులలో ఆనందం నిండి ఉంటుందని,కాంగ్రెస్ గుర్తు చేతి కుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని ప్రచారంను నిర్వహించినారు. ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య,నాయకులు పబ్బు నరేందర్, బత్తిని సహదేవ్,కుంభం నారాయణరెడ్డి,కాసుల వెంకన్న,బత్తిని సత్యనారాయణ, కోమరయ్య,రాజు,విష్ణు,మల్లిఖార్జున్,వెంకటేశం తదితరులు పాల్గోన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో మునుగోడు అభివృద్ధి చెందింది

## ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



మర్రిగూడ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో పరుగులు తీస్తుందని మునుగోడు అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పలు గ్రామాలను పర్యటించి మాట్లాడారు. కెసిఆర్ నాయకత్వంలో ఉప ఎన్నికల్లో మునుగోడు అభివృద్ధి చెందిందని అత్యధిక నిధులు తీసుకొచ్చినట్లు కూసుకుంట్ల వెల్లడించారు. ప్రతి మండలంలో సిసి రోడ్లు, మిషన్ భగీరథ నీళ్లు, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఇక్కడి ప్రాంతం వాడిగా నన్ను గెలిపించాలని కోసుకుంట్ల పేర్కొన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన రాష్ట్రంలో టిఆర్ఎస్ జండా ఎగురుతుందని కూసుకుంట్ల ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీతా కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్, ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపిటిసిలు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలం కోతులారం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీకీ చెందిన పలువురు బిజెపి పార్టీకి రాజీనామా చేసి బుదవారం మునుగోడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో బిజెపి పార్టీ యువజన అధ్యక్షుడు కందుల సురేష్, మాజీ వార్డు సభ్యులు బంగారు మల్లేష్, భైరోజు వెంకటసాయి, భీమనపల్లి నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోతులారం గ్రామ సర్పంచ్ పారిజాత సత్యనారాయణ, బిఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బంగారు రవి, కోతులారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జాజుల నర్సింహ, కార్యదర్శి కందుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఎన్నికల ప్రచారం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నకిరేకల్ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిబోజ్జ చిన్న వెంకులుకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ రామన్నపేట పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా నాయకులు జెల్లెల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బోడ్డపల్లి వేంకటేశం, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, నాయకులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గుండాల బిక్షం, కల్లూరి నగేష్, గోర్గె సోములు, పిట్టాల శ్రీనివాస్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి విజయం కోసం తనయుని ప్రచారం





చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం నేరడ గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం తనయుడు వేముల విపుల్ గ్రామంలో కాటమయ్య గుడి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి దుబ్బాక అమరేందర్ రెడ్డి (ఎన్నారై) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంటింటి ప్రచార కార్యక్రమం పాల్గొనడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల విదేశంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దుబ్బాక అమరేందర్ రెడ్డి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది రాగానే సోనియా గాంధీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేసి ప్రతి పేదవాడి అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. వేముల వీరేశమును అత్యధిక మెజార్టీతో గెలిపించి నకిరేకల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డగాని నరసింహ గౌడ్, దుబ్బాక జగ్జీవన్ రెడ్డి, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,చిరబోయిన కృష్ణయ్య, మిర్యాల నరేష్, సముద్రాల శంకర్,వర్కాల గాలిబ్, మిరియాల మహేందర్, వెంకట్రావు, చంద్రయ్య,వార్డు సభ్యులు దోటీ లింగయ్య,రామచంద్రు వడ్డేపల్లి పుష్ప, బిక్షం, వల్లం యాదిరెడ్డి, లింగారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దోపిడీ పాలన పోవాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి

## జనసమితి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో దోపిడీ పాలన పోవాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలని జన సమితి జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్ అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధి లో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్ అధ్వర్యంలో మాధవనగర్ కాలనీలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అని కోరారు. ఉద్యమ ఆకాంక్షలు ఒక్కటి కూడా నెరవేరలేదని, నిధులు నీళ్ళు నియామకాలు కోసం తెచ్చుకున్న తెలంగాణలో ఒకే ఒక్క కుటుంబం లబ్ధి పొందిందని అన్నారు. ఈ సారి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గ ఎన్నికలలో జన సమితి, సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి హస్తం గుర్తు పై మి అమూల్యమయిన ఓటు వేసి గెలపించివసిందిగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలంగాణ జన సమితి అధ్యక్షులు రావిరాల గణేష్, పట్టణ కార్యదర్శి మహేశ్వరం రాఘవేంద్ర,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఓబీసీ అధ్యక్షులు బిట్ల గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్ర చందు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్, కుసుమ వెంకటేష్ ,మారేపల్లి పాండు, భోగ గణేష్,ముషం అంబదాసు, అందేకోటి వెంకటేష్,మల్లికార్జున్, నర్సన్న, నాగులు తదితరులు పాల్గొన్నారు.

# రోశమ్మ సంతాప సభలో పాల్గొన్న బొల్లం ఇందిర



కోదాడ, మేజర్‌న్యూస్ : తొగర్రాయి సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ మాతృమూర్తి రోశమ్మ సంతాప సభ బుధవారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య సతీమణి ఇందిర పాల్గొన్నారు. రోశమ్మ చిత్రపటం వద్ద ఇందిర నివాళులర్పించారు. కావ్య, నెమ్మాది దేవమణి, శ్రీను, వేలాద్రి, ఉపేందర్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో పలువురి చేరిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డిగూడెం గ్రామంలో బుధవారము ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల మల్లారెడ్డి, మేకల ప్రభాకర్ రెడ్డి, హమాలీ సంఘం అధ్యక్షుడు వారాల అంజి రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఏరబోలు సత్యనారాయణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ బొక్క అమృత ధర్మారెడ్డి, ఉప సర్పంచ్ నారి రాజేందర్, రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సరసాని నర్సిరెడ్డి,వారాల రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని, భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, సూరేపల్లి రమేష్, తడక గౌరీ శంకర్, కట్కూరి పాండు, గుండు ఉప్పలయ్య, బోగ స్వామి, నీలమ్మ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 20న నకిరేకల్‌లో సీఎం సభ



నకిరేకల్, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ అధినేత, సీఎం కెసీఆర్ ఈ నెల 20న నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలో పర్యటించనున్నారు. ప్రజా ఆశీర్వాద సభలో కెసిఆర్ పాల్గోననున్నారు. అందుకు గాను మండల కేంద్రంలోని మూసీ రోడ్‌లో సభ స్థలంతో పాటు వాహనాల పార్కింగ్, ఇతర సౌకర్యాల కోసం విశాలమైన ప్రదేశాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు.

# వేముల వీరేశాన్ని గెలిపించాలని కోరిన ఎంపీపీ



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశాన్ని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు ఆద్వర్యంలో ప్రజలను కోరారు. బుధవారం నికరేకల్ మండలంలోని మోదిని గూడెం, మంగళపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ ఆధికారంలోకి అమలుచేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, కాంగ్రేస్ పార్టీ నాయకులు , కార్యకర్తలుతో పాటు బీజీఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీలోకి భారీగా చేరికలు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : పెర్క కొండార గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రేస్ పార్టీలో చేరారు. నకిరేకల్ కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం ఆద్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ నుండి కాంగ్రేస్ పార్టీలో చేరారు. నకిరేకల్‌లోని వేముల వీరేశం నివాసంలో వీరందరికి కాంగ్రేస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల కృష్ణ, యుగేంధర్ రెడ్డి, నుక భద్రయ్య, గందమల్ల అనంత లక్ష్మి, మంగదుడ్ల ఉమా రాణి, మాలదేవ్ యాదవ్, బైరెడ్డి శేఖర్‌రెడ్డి, నంధ్యాల అంజి రెడ్డి, మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్, గన్నపురెడ్డి బిక్షం రెడ్డి, చిగుళ్ళ శ్రీనివాస్ యాదవ్, యానాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధాయుడు నిరంతర విద్యార్థి అయి ఉండాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయుడు నిరంతరం తాను నేర్చుకుంటూ ఉంటేనే విధ్యార్థులకు కొత్త విషయాలు నేర్పించగలు గుతారని మండల విద్యాఅధికారి ఎం. నాగయ్య అన్నారు. మండలంలోని పెర్క కొండారం గ్రామ ఉన్నత పాఠశాలకు నల్లగోండ డైట్ నుండి పర్యవేక్షణ బృందం సందర్శించిన సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయా తరగతి అభ్యాసన ఫలితాలతో పాటు విధ్యార్థులకు చదవటం, రాయడం విధిగా నేర్పించాలన్నారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ బృందం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల సైదులు, డైట్ పర్యవేక్షక బృందం సభ్యులు పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గోన్నారు.

# చట్టసభల్లో ప్రజా సమస్యలు లేవనెత్తాలంటే సిపిఎం అభ్యర్థులు గెలవాలి : చెరుపల్లి సీతారాములు






చిట్యాల, మేజర్‌న్యూస్ : పార్టీలు మారే అభ్యర్థులకు ఓటు వేసే కంటే నిజాయితీగా పనిచేసే సిపిఐఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా చట్టసభల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి దోహద పడుతుందని సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో ప్రారంభమైన సిపిఐ ఎం ఎన్నికల ప్రచారం బుధవారం నేరడ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. దేశంలో ప్రమాదకరమైన రాజకీయాలు బిజెపి నడుపుతుందని మునుగోడు నియోజకవర్గం లో జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్ రెడ్డిని ఓడించడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కమ్యూనిస్టులు అవసరము ఏర్పడిందని అన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు మాకు స్వచ్ఛందంగా మద్దతు తెరపాలని కోరగా పేదల పక్షాన పోరాడే సిపిఎం పార్టీ చట్టసభల్లో ప్రజల తరపున తమ వానిని వినిపించాలని ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని అన్నారు. ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టుల పోరాట ఫలితమే అని అన్నారు. సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రాఘవరెడ్డి, నోముల నరసింహయ్యలు నిజాయితీగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం శాసనసభలో తమ గొంతు వినిపించడం ద్వారా అధిక నిధులు తీసుకువచ్చారని అన్నారు. పార్టీ నాయకులు ఎక్కడ సిపిఐఎం పార్టీ అభ్యర్థి బొజ్జ చినవెంకులు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఐఎం అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ దళితులను సీఎం చేస్తానని, ప్రతి ఒక్క దళితునికి మూడెకరాల భూమి ఇస్తానని బిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వీరారెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, జిట్టా సరోజ, మల్లం మహేష్, చిట్యాల మండల రూరల్ కార్యదర్శి ఆరూరి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు జోర్రీగల శ్రీనివాసులు, పార్టీ నాయకులు ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, బయ్యన్న, గాలి నరసింహ, శీల రాజయ్య, మెట్టు నరసింహ, ఉయ్యాల సత్తయ్య, అక్కెనపల్లి నాగయ్య, నకిరేకంటి రాములు, పంది రమేష్, కల్లూరి కుమారస్వామి, వడ్డేపల్లి ఎల్లయ్య, కందగట్ల గణేష్, పిల్లలమర్రి లక్ష్మయ్య, సంకోజు నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆదరిస్తే మరింత అభివృద్ధి

## ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తనను మరో మారు ఆదరిస్తే ఆలేరు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలాలలోని లప్ప నాయక్ తండ, రాళ్ల జనగాం, జంగంపల్లి, మైలార్ గడ్డ తండా, మల్లాపురం, గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపిలకు ఓటు వేస్తే అభివృద్ధి కుంటూ పడుతుందని చెప్పారు. అంతకుముందు మహిళలు ఎమ్మెల్యే సునీతకు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో మల్లాపురం సర్పంచ్ కర్రె వెంకటయ్య, జంగంపల్లి సర్పంచ్ మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, జడ్పీటీసీలు మల్లాపురం ఉపసర్పంచ్ పి మాధవులు గ్రామ శాఖ అధ్యక్షుడు బీరు మల్లయ్య పాల్గొన్నారు.


# టీ టైం షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ మాలిక్

కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీ ఎమ్మెల్యే అబ్దుల్ మాలిక్ చేతుల మీదుగా తిరుమల హాస్పిటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన టీ టైం షాప్ ప్రారంభోత్సవం నిర్వహించారు. గద్దెల వెంకటేశ్వర్లు, నాగరాజు, హనుమంతరావు, బ్రహ్మం, సంజీవ నాయక్, గోపి, హమీద్, అదిల్, ఇస్మాయిల్, నాగుల్ మీరా పాల్గొన్నారు.



# మునుగోడు బిఆర్ఎస్ పార్టీకి భారి షాక్ !

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పులిపల్పుల గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్‌లో ఉపందుకున్న చేరికల జోరు



మునుగోడు, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతుంది. బుదవారం మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన ప్రస్తుత బిఆర్ఎస్ సర్పంచ్ పందుల మారయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంభంపాటి సైదులు తో పాటు పలువురు వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వైఖరికి నిరసనగా మేము కాంగ్రెస్ పార్టీలో చేరినామని రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఖాయమని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలతో పేద ప్రజలకు న్యాయం చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఏడవ వార్డు సభ్యులు కంభంపాటి మమతా జానయ్య, గోపనబోయిన భానుప్రసాద్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోటి నారాయణ, సోలిపురం సర్పంచ్ నకిరేటికంటి యాదయ్య, మండల వైస్ ఎంపిపి అనంత వీణ లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మునుగోటి యాదగిరి, మాజీ సర్పంచ్ వెంకటయ్య బొడ్డుపల్లి నగేష్, యువజన నాయకులు జంగిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతిచే ఓటింగ్ శాతం పెంచాల్సిన ఆవశ్యకత - యువత పాత్ర అంశంపై అవగాహన కార్యక్రమం

- హాజరైన సిబిఐ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ జె.డి లక్ష్మినారాయణ
- ఓటు హక్కు ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అన్న జె.డి
- జాగృతి అభ్యుదయ సంఘం కార్యక్రమాల పట్ల హర్షం





వనస్థలిపురం,మేజర్న్యూస్:తెలంగాణ రాష్ట్ర ఎన్నికలను పురస్కరించుకొని జాగృతి అభ్యుదయ సంఘం నిర్వహిస్తున్న రైట్ ఓట్ ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా అభ్యాస మహిళా డిగ్రీ కళాశాల వారి సౌజన్యంతో బుధవారం బొమ్మిడి నాగిరెడ్డి గార్డెన్స్‌లో ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచాల్సిన ఆవశ్యకత – యువత పాత్ర అంశంపై అవగాహన చైతన్య కార్యక్రమం జరిగింది. కొత్తగా ఓటు హక్కు పొందిన సుమారు 4 వందల మంది డిగ్రీ విద్యార్థినిలతో జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సి.బి.ఐ విశ్రాంత జాయింట్ డైరెక్టర్, జె.డి ఫౌండేషన్ చైర్మన్ వి.వి. లక్ష్మినారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడి లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఓటింగ్ శాతం పడిపోవడానికి కారణం ప్రధానమైనటువంటిది ఓటు విలువ గురించి అవగాహన లేకపోవడం, ఓట్లు పూర్తయిన తరువాత తిరిగి మరల ఐదు సంవత్సరాల వరకు వాటికి సంబందించిన ఎటువంటి ప్రణాళికలు చేపట్టకపోవడం వలన, అవగాహన లోపం వలన ప్రతి ఒక్కరు ఓటు వేయాలన్నటువంటి ఆలోచన వారిలో కలగడం లేదన్నారు. ప్రతి ఒటరును జాగృతం చేసినపుడు ఓటింగ్ శాతాన్ని పెంచవచ్చుని అలాగే జాగృతి అభ్యుద సంఘం లాంటి స్వచ్ఛంద సంస్థలు ఒక నమూనా ఓటింగ్ మిషన్ కూడా తీసుకొని ఏ విధంగా ఓటు వేయాలి అనేది కూడా జాగృతం చేయాలని తెలిపారు. ఓట్లు వేసిన తర్వాత ఓటరు యొక్క ఫీడ్ బ్యాక్ తీసుకున్నపుడు ఆ ఓటర్లలో చైతన్యం కలుగుతుందని తెలిపారు. ఓట్ల సమయంలో మీడియాలో వస్తున్న కథనాలను చూస్తు పోలింగ్ బూత్ వద్ద చాలా లైన్ ఉందని, ఎండగా ఉందని, అంత ఎండలో కూలో నిలబడి ఓటు వేయాలేమని ఎక్కడెక్కడో జరుగుతున్న వాటిని టీవీలలో చూస్తు భయంతో ఇంతరిస్క్ ఎందుకు అని బయటకు రావడం లేదని, ఇటీవల కాలంలో ఇటువంటి సంఘటనలు ఎక్కువవుతున్నాయన్నారు. టెక్నాలజీ పెరుగుతున్న రోజుల్లో లక్షల రూపాయలను కూడా క్షణంలో ట్రాన్స్‌ఫర్ చేస్తున్నటువంటి టెక్నాలజీ ఉన్నపుడు మొబైల్ పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం వలన కూడా ఎక్కువ ఓటింగ్ శాతం పెరుగుతుందని, అలాగే సుమారు 22 దేశాలలో ఓటింగ్ కంపల్సరీ అనేటటువంటి విధానాన్ని అమలు చేయడం వలన ఎక్కువ శాతం ఓటింగ్ జరుగుతుందన్నారు. ఓటు వేయడం అనేది కనీస బాధ్యత అని ప్రతి పౌరుడు గమనించాల్సిన అవసరం ఉందని జెడి తెలిపారు. జాగృతి అభ్యుదయ సంఘం అంటే స్వచ్ఛంద సంస్థ ఇప్పటి వరకే కాకుండా తిరిగి మరల ఐదు సంవత్సరాల ఎన్నికల వచ్చేంత వరకు ప్రతి కళాశాలలో విద్యార్దులకు ఓటు హక్కును వినియోగించుకునే అవసరాన్ని విధానాన్ని తెలియజేసి ఓటర్లను చైతన్యం చేయడం వలన ఎక్కువ ఓటింగ్ శాతం పెరుగుతుందని, యువత ఆలోచించే ఆలోచనలు కేవలం నోటి మాటలకే కాకుండా ఒక నాయకున్ని ఎన్నుకునే దాంట్లో చొరవ చూపాలని కోరారు. సభా కార్యక్రమానికి ముందుగా జరిగిన భారీ ర్యాలీ ని జెడి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్.కె.ఎన్ కళాక్షేత్రం వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలు సభికులను ఆలరించాయి. కార్యక్రమంలో దాత, సేవారత్న సమాజిక శ్రేయోభిలాషి నక్కా శ్రీనివాస్‌యాదవ్, అభ్యాస కళాశాల డైరెక్టర్లు మల్లేష్, సునీత, ఆధ్యాపకులు శ్రావణి, చంద్రారెడ్డి, జెడి ఫౌండేషన్ కన్వీనర్ కవిత పింగళి, శ్రీరాములుగౌడ్, శ్రీ రంగనాద్, ఇస్మాయిల్ గురుజీ, యాదా రామలింగేశ్వర్‌రావు, వనస్థలి పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మణ్, జెడి ఫౌండేషన్ సభ్యులు నందకిషోర్, పశుపతి, మల్లారెడ్డి, పి. కృష్ణాదిశేషు, న్యాయవాది పోతురాజు, గుద్దేటి నర్సింహులు, సత్యనారాయణ, సీతారా మశర్మ, శ్యామ్ సుందర్, డా. వెంకట్ ఆచార్య, డా. మనోజ్ఞ, మనోహర్, అల్లాడి పరమేశ్వర్, డాక్టర్ భావన తదితరులు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలపిస్తామంటూ ఏకగ్రీవ తీర్మానం చేసిన శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం



కాప్రా, మేజర్‌న్యూస్ : మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్, మంగాపురం కాలనీ, శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం కాప్రా సర్కిల్ వారు, బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే తమ సామాజిక వర్గానికి మంచి జరుగుతుందనే నమ్మకంతో, వ్యక్తిగతంగా అందరికీ సుపరిచితుడైన బిఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి నిత్యం పేద ప్రజలకు అండగా ఉంటూ, పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి కలిగిన బండారి లక్ష్మారెడ్డి లాంటి నాయకుడు ఉప్పల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉంటే, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని, తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ నేథ్యంలోనే తమ విశ్వకర్మ టెంపుల్ సంఘ కార్యాలయ నిర్మాణానికి కొంత స్థలం కేటాయించి, నిర్మాణం చేపట్టాల్సిందిగా బండారి లక్ష్మారెడ్డి గారిని కోరడంతో, రేపు ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలిచిన వెంటనే, మీరు కోరిన విధంగానే అర్హులైన వారందరికీ బీసీబందు లక్ష రూపాయలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని, అలాగే సంఘ భవన నిర్మాణం చేపడతామని, బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు

## అంబర్‌పేట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రోహిన్ రెడ్డి ప్రచారం




అంబర్ పేట, మేజర్ న్యూస్: కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిన్ రెడ్డి బుధవారం ఉదయం అంబర్ పేట డివిజన్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ లోని వాటర్ వర్క్స్ సివిల్ బోర్డ్,అహ్మద్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన మాజీ కార్పొరేటర్ పులి జగన్,పార్టీ నాయకులు సత్తిబాబు గౌడ్, రవి, శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. 11/15, 6:02 : కాచిగూడ డివిజన్ లో బిజెపి అభ్యర్థి,మాజీ మంత్రి కృష్ణ యాదవ్ బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన డివిజన్ లోని రమేష్ యాదవ్ దొడ్డి, క్వాలిటీ గార్డెన్ ,మైనర్ పట్టి, మెహతర్ బస్తి , చర్చి లైన్ , గణేష్ దేవాలయం కుదభి గూడా ,ధరంమ్ పాల్ లేన్,ప్రభాత్ వెనుక,మహాలక్ష్మి కేంద్రం ,ఆర్య సమాజ్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ ఓటర్లను కలిసి కమలం గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ కుమార్ ,వైస్ ప్రెసిడెంట్ రమేష్ యాదవ్,షేర్ సాగర్ సుభాష్ పటేల్ ఎస్.జే రాము, ఎం ,నర్సింగరావు,అరవింద్ మిలింద్ ,అశోక్ ,మిలింద్,కులకర్ణి రాజకుమార్ ,ఆది ,నగేష్, వాసు,దిలీప్ సంతోష్ ,బీమ్ రాజ్ రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే సబ్బండ వర్ణాల సంపూర్ణ మద్దతు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో కారు జెట్ స్పీడ్ తో దూసుకెళ్తోంది. పలు కాలనీలు, సంఘాలు ముక్తకంఠంతో గులాబీకి సంపూర్ణ మద్దతు పలుకుతున్నాయి. తాజాగా బీఆర్ఎస్ కు మరింత మద్దతు వెల్లువెత్తింది. ఈ మేరకు మహ్మదీ కాలనీ, సామ్రాట్ కాలనీ, రాజలింగ గార్డెన్ కు చెందిన పెద్దలు, ప్రముఖులతో... సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ఆత్మీయంగా సమావేశమయ్యారు. బీఆర్ఎస్ కు మద్దతివ్వాలని కోరారు. ఈ సందర్భంగా జనమంతా స్వచ్ఛందంగా కారుకు జై కొట్టారు. లాస్యనందిత వెన్నంటి ఉంటామని ప్రతినబూనారు. సంక్షేమ పథకాల బీఆర్ఎస్ కే తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. రోజుకో పార్టీ, పూటకో జెండా మార్చే పార్టీలను నమ్మేది లేదని తేల్చిచెప్పారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం దివంగత ఎమ్మెల్యే సాయన్న ఎంతో సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. గతంలో సాయన్నను ఎలా గెలిపించుకున్నామో.. ఇప్పుడు అలాగే లాస్యనందితను కూడా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని జనం స్పష్టం చేశారు.

## లివ్ ఫర్ ఎ లెగసీ పుస్తకావిష్కరణ




హైదరాబాద్ మేజర్ న్యూస్ :మాదాపూర్ హోటల్ దశపల్ల హోటల్ లో జరిగిన ఎ.ఎస్. చిన్నబాబు సుంకవల్లి, రచించిన లివ్ ఫర్ ఎ లెగసీ' అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ ఈ పుస్తకం జీవిత ప్రయోజనాన్ని వారసత్వంగా చక్కగా నిర్ధారిస్తుంది, క్యాన్సర్ వెనుక ఉన్న విజ్ఞాన శాస్త్రాన్ని స్పష్టతతో మరియు సులభంగా అర్థం చేసుకునే పద్ధతిలో పరిచయం చేస్తుంది, ప్రస్తుత మరియు అభివృద్ధి చెందుతున్న చికిత్సా దృశ్యాలను పర్యవేక్షిస్తుంది మరియు భయాన్ని దూరం చేస్తుంది. అని అన్నారు ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ అరుణ్ తివారీ, మాజీ డిజిపి మహేందర్ రెడ్డి, సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు



కోటి దీపోత్సవం ఎన్టీఆర్ స్టేడియం లో వైభవంగా జరుగుతుంది. కోటి మల్లెలతో శివ స్పటిక లింగాన్ని పూజించారు.కోటి గరికతో గఛీజశ పూజ చేశారు. సమ్రన్యునికి పూజ జరిగింది..

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

### కాంగ్రెస్ పారీట ఎమ్మెల్యే అభ్యర్థి బిఎల్ఆర్

# బత్తుల లక్ష్మణ్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలి

### డీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్‌నాయక్



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : ఈ రోజు మిర్యాలగూడ నియోజకవర్గ ఆపద్భాందవుడు, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అడవిదేవులపల్లి మండలంలోని చింత చెట్టు తండా, బంగారి కుంట తండా, ముల్క చెర్ల, బాలాజీ తండా, బాలె పల్లి, చిట్యాల గ్రామాలలో పర్యటించడం జరిగింది. మధ్యాహ్నం స్వల్ప విరామం తర్వాత కొత్త నందికొండ నుంచి తిరిగి ప్రారంభం అవుతుంది అని తెలిపారు. గ్రామ గ్రామాన వారికి ఆత్మీయ ఆహ్వానం పలకడంతో పాటు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ గారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులైన కొందరు బిఆర్ఎస్ పారీట నాయకులు బిఎల్ఆర్ సమక్షంలో బాలాజీ తండాకు చెందన పాతులోతు రమేష్, టిక్య, అశోక్, జతవత్ సేవులు బిఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ అధికారంలో లేకపోయినా, ఎటువంటి పదవులు లేకపోయినా వారి సొంత డబ్బుతో ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్నారు. అలాంటి నాయకుడిని గెలిపించేందుకు మేము కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పొదిల శ్రీనివాస్, మండల పార్టీ ప్రెసిడెంటు బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ ముసుకు వెంకయ్యకు ఘన నివాళులు

నడిగూడేం,మేజర్‌న్యూస్:కామ్రేడ్ ముసుకు వెంకయ్యఆశయ సాధన కు సిపిఎం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.బుధవారం మండలం లోని బృందావనపురం లో సిపిఎం నాయకులు కామ్రేడ్ ముసుకు వెంకయ్య సంతాప సభ లో పాల్గొని ఘన నివాళులు అర్పించారు.ముసుకు వెంకయ్య పార్టీ బలోపేతానికి చేసిన కృషిని స్మరించారు.ఈకార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్,బొడ్డు వెంకట్ నారాయణ,కాసాని వినోద్,కొరట్ల ప్రసాద్,బెల్లంకొండ శ్రీను,వారి కుటుంబ సభ్యులు ముసకు వీరస్వామి,జానయ్య,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### పెద్దమ్మ గుడి నుండి భువనగిరి ఎల్లమ్మ గుడి వరకు

# పాదయాత్ర నిర్వహించిన చింతల




వలిగొండ మేజర్‌న్యూస్ :భువనగిరి నియోజక వర్గ,స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హ్యాట్రిక్ సాధించాలని కోరుతు వలిగొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి నుండి భువనగిరి ఎల్లమ్మ గుడి వరకు బీఆర్ఎస్ యువజన విభాగం ఆద్వర్యంలో పాదయాత్రను నిర్వహించారు.ఈ పాదయాత్రను జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంబించినారు.ఈ సందర్భంగా మాటలాడుతు ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో భువనగిరి నియోజక వర్గంలో పైళ్ల శేఖర్‌రెడ్డి 3వ సారి ఎమ్మెల్యేగా గెలవాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో యువకులకు తెలంగాణలో మంచి భవిష్యత్ ఉన్నదని తెల్పారు. ఈ కార్యక్రమములో పాదయాత్రను నిర్వహించిన వారు యువజన విభాగం అధ్యక్షులు గూడూరు శేఖర్‌రెడ్డి,పల్సం రాజు,కుతాడి సురేష్,పల్లపు విజయ్, బాలరాజు,సందీప్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరు



ఆత్మకూరు (ఎం), మేజర్ న్యూస్ : కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరని కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం మండలంలోని తుక్కపురం, కూరెళ్ల, పుల్లాయిగూడెం, రాఘవపురం, దుబ్బెల్లి, నరసాపురం, లింగరాజుపల్లి, పల్లెర్ల, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ స్కీములను అమలు చేస్తామని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతి కోసమే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీములను ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల నియామకాలు జరుపుతామని, మాలక్ష్మి పథకంతో మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా పథకం కింద రైతులకు,కౌలు రైతులకు ఎకరానికి 15000

### ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేస్తాం



రూపాయలు వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్ ఇస్తామని ఇలా గృహ జ్యోతి ఇందిరమ్మ ఇల్లు యువ వికాసం, చేయూత పథకాల ద్వారా ప్రజలకు లబ్ది చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను, బిఆర్ఎస్ పార్టీ కాపీ కొట్టి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి మరోసారి ముందుకు వస్తుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వ్యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మ, శ్రీశైలం, వైస్ ఎంపీపీ మల్లేష్, సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నడిగూడేం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రం లోని ఎస్వీఆర్ టెక్నో స్కూల్లో మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయ వేషాధరాణలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాసాని ఉపేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

***మునగాల :*** మండల కేంద్రం లొని న్యూ ప్రజ హైస్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సంధర్బంగా కరస్పాండెంట్ కాంచాని కృష్ణ మూర్తి మాట్లాడుతు విద్యార్థుల భవిష్యత్తు కు నిరంతరం ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి భాధ్యతాయుతంగా నిర్వహించినప్పుడే విద్యార్థులు ఉన్న స్థానం నుండి ఉన్నత శిఖారాలకు చేరుకోవడాని సాధ్యమవుతుందన్నారు.ఈసంధర్బంగా విద్యార్థులు ప్రజా ప్రథినిధుల,విద్యాశాఖాధి కారుల వేషాధారణల్లొ అలరించారు.కలెక్టర్ గా ఎం సందీప్,డిఈఓ గా చరణ్ తేజ్,ఎంఈఓ గా సన,పాఠశాల కరస్పాడెంట్ గా నాల్ సింగ్,హెచ్‌ఎమ్ గా యశస్వీనీ తదితరులు పాల్గొన్నారు.

***నడిగూడెం :*** మండలంలోని రామపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి ఎండి సలీం షరీష్ హాజరై మాట్లాడుతూ స్వపరి పాలన దినోత్సవం సందర్బంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేయడం ఎంతో ఆకట్టుకుందని ఉపాధ్యాయులుగా ఒక రోజు వ్యవహరించడం పట్ల ఉపాధ్యాయ వృతి పట్ల ఆసక్తి కలిగే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు కష్ణసుఖాలను కూడా విద్యార్థులకు ఆశస్సులను తెలుసుకునే వీలు కలుగుతుంది అన్నారు.ఈ సందర్బంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రామదాసు విద్యార్థులకు ఆశీస్సులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి శారద ,ఎమ్ నాగలక్ష్మి, జి సునీత కుమారి ,మద్దెల చిన్నప్ప,కొంపెల్లి శ్రీనివాసరావు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్‌లో కుంభం కీర్తి రెడ్డి కాంగ్రేస్ ఎన్నికల ప్రచారం



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని పలు వార్డులలో భువనగిరి నియోజక వర్గ కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్ది కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని కాంగ్రేస్ అభ్యర్ధిగా ఈ సారి అత్యధిక భారి మేజార్టితో గెలిపించాలని ప్రజలను కోరారు.స్దానిక నాయకుడిగా,అధికారం ఉన్న లేకున్న పేద ప్రజలకు తన సోంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని,ఎమ్మెల్యేగా గెలిపిస్తే,మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెల్పారు.గత రెండు సార్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన పైళ్ల ఈ ప్రాంత ప్రజలకు ఏమి చేయలేదని అన్నారు.నిరంతరం మీ వెంట ఉండే నాయకుడిగా మీరు కాంగ్రేస్ పార్టీ అభ్యర్ధిగా నిలచిన కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని కాంగ్రేస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమములో తంగళ్లపల్లి రవికుమార్,ఎండి మజార్,దొనకొండ వనిత,అబేద్ అలీ,పిన్నింటి స్టాన్లీ,పెంట వినయ్,పెంట నీతిన్,బెండ శ్రీకాంత్,రాజు,వెంకట్ నాయక్,ఎండి ఎజాజ్,రషీద్ హుస్సేన్,ఆప్రత్ జహ తదితరులు పాల్గోన్నారు.

# గిరిజన గ్రామాలలో కుంభంకు బ్రహ్మరథం పడుతున్న గిరిజనులు



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి నియోజక వర్గ కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్ధి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరుతు మండల పరిదిలోని పలు గిరిజన గ్రామాలలో కుంభం అనిల్ కుమార్‌రెడ్డి భార్య కుంభం కిరణ్ జ్యోతి రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాటలాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు అంటే గిరిజనులకు 12శాతం రిజర్వేషన్,డబుల్ బెడ్ రూం, కొత్త రేషన్ కార్డులు,పెన్షన్లు నేటికి ఇవ్వలేదని ఆరోపించారు.ఇప్పటికి తండాలలో గతంలో కాంగ్రేస్ పార్టీ కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే కనబడుతున్నాయని అన్నారు.కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్ధి కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి కాంగ్రేస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమములో ఎంపీటీసీ సుజాత గోవర్ధన్,ఆర్టి చైర్మన్ మహేష్,రమేష్ తదితరులు పాల్గోన్నారు.

సూర్య
16-11-2023 గురువారం

# వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



తుంగతుర్తి, మేజర్న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రామన్న గూడెం, వెలుగుపెల్లి, అన్నారం, గొట్టిపర్తి, రావులపల్లి తదితర గ్రామాల నుంచి వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు భారీ సంఖ్యలో బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. చేరే వారిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామిల్, చెవిటి వెంకన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మందులు సామేలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మొదటి నుండి పాల్గొన్న ఈ ప్రాంత మాదిగ బిడ్డను, స్థానికుడని అయినా నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు ఎలక్షన్ అబ్జర్వర్ శాంతకుమారి, నియోజకవర్గ కోఆర్డినేటర్ బాలలక్ష్మి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు కృష్ణమూర్తి, పెండెం రామ్మూర్తి, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండ రాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ కుమ్మ్కు జోహార్, రాంబాబు, గంగరాజు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పైళ్ళ గెలుపు కోసం జోరుగా ప్రచారం

భూదాన్పోచంపల్లి, మేజర్న్యూస్ : అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధవారము పురపాలక కేంద్రం, మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధిని గూర్చి ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. మరోసారి ఆశీర్వదించి పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు తడక రమేష్, కొట్టం కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డమోని చంద్రం యాదవ్, గునిగంటి మల్లేశం గౌడ్, చేరాల నరసింహ, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, రావుల శ్రీనివాస్, మంగళపల్లి శ్రీహరి, మైసగోని వెంకటేశం, జినుకల యాదగిరి, తంగేళ్ల దశరథ, చింతకింది కిరణ్, కొండ శివ, వేముల సుమన్ గౌడ్, ప్రవీణ్, మద్ది మధుసూదన్ రెడ్డి, రావుల యాదగిరి, బాలం రామకృష్ణ, సీతయ్య, బొడ్డు జనార్ధన్, గునిగంటి గిరి, కొయ్యడ కిరణ్, గవ్వల మహేష్, గునిగంటి శేఖర్, ఐలేష్, రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుంది

## నల్లగొండ కాంగ్రెస్ శాసనసభ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

కనగల్, మేజర్న్యూస్ః మండలంలోని ధర్వేశపురం, మంచినీళ్లు బావి, చర్లగౌరారం, కన్నె బాయ్ తండా, ఇస్లాం నగర్, గూడెం, తిమ్మన్నగూడెం, ఎస్ లింగోటం, బాబాసాయిగూడెం, చెట్ల చెన్నారం, చిన్న మాదారం, తంగెళ్లవారి గూడెం, ఇరుగంటిపల్లి, జంగమయ్య గూడెం గ్రామాల్లో నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ధర్వేశిపురం శ్రీ రే ణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా నేను మంత్రిగా ఆమరణ నిరాహార దీక్షను చేపట్టానన్నారు. నల్లగొండలో ఫ్లోరైడ్ నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేసి మంచినీటి సౌకర్యాన్ని, మెడికల్ కళాశాలను, ఉదయ సముద్రం నుంచి బ్రాహ్మణ వెల్లంల సొరంగం పనులను చేపట్టిన ఘనత కాంగ్రెస్దే అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, నిధులు, నియామకాలను మరిచి కెసిఆర్ సొంత ఇంట్లోనే ఐదు ఉద్యోగాలు సంపాదించుకొని ఐదు వేల కోట్లను దోసుకున్నారన్నారు. నల్లగొండ అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను అసెంబ్లీకి పంపిస్తే ఉన్నత పదవులు అధిరోహించి నల్లగొండలో మరింత అభివృద్ధి చేస్తానన్నారు.కల్లబొల్లి మాటలు చెప్పే బిఆర్ఎస్ పార్టీని గ్రామాలలో నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా నా గెలుపును ఎవరు ఆపలేరు అన్నారు. కనగల్ మండల ప్రజల అందరికీ నేను ఎప్పటికి రుణపడి ఉంటాను అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే భారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్దే అని అన్నారు. నేడు సాగు, త్రాగు నీరు అందిస్తున్న బహుళార్థక సాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్ ను కట్టించింది వాస్తవం కాదా అన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ మాటలు నమ్మి తమ ఓటును వేస్తే మరో 20 ఏళ్లు అభివృద్ధి వెనకకు పోతుంద





న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుపు రెడ్డి, మాజీ సర్పంచ్ చీరేటి వెంకటరెడ్డి, దేప కరుణాకర్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్రెడ్డి, భిక్షం యాదవ్, కూసుకుంట్ల రాజారెడ్డి, చిలక రాజు వెంకన్న, నాగరాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ప్రజలే గెలిపిస్తారు

## - కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ





చౌటుప్పల్, మేజర్న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడంతో ప్రజలందరూ బిఆర్ఎస్ ప్రభుత్వం పై సంతోషంతో ఉన్నారని మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి అరుణ తెలిపారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 9వ వార్డులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సతీమణి కూసుకుంట్ల అరుణ, తన కుటుంబ సభ్యులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ఎన్నిక తర్వాత సుమారు 48 కోట్లతో చౌటుప్పల్ మున్సిపాలిటీని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అభివృద్ధి పరచారని. మున్సిపాలిటీలో ప్రతి వార్డులో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతో అభివృద్ధిలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కన్నుల పండుగగా కనబడుతుందని నిత్యం ప్రజా సేవలో ఉండే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తామని ప్రచారంలో ప్రజలు తెలుపుతున్నారని అన్నారు. ప్రజా సేవ చేసే ప్రజా నాయకుడికి ప్రజలు పట్టం కడతారని ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూడా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో ప్రజలే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో భీఆర్ఎస్ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ బొడిగే అరుణ బాలకృష్ణ గౌడ్, నాయకులు తొర్పునూరి నరసింహ గౌడ్, నరేందర్ సాగర్, రెడ్డగోని మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట 9వ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక

## బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎన్.డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్న్యూస్ : యాదగిరిగుట్ట మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ మిత్రపక్షాల అభ్యర్థి దండబోయిన అనిల్ యాదవ్ నేడు సీపీఐ పార్టీకి రాజీనామా చేశాడు. సీపీఐ కాంగ్రెస్ మిత్రపక్షాల అభ్యర్థిగా 9వ వార్డులో గెలిచిన అనిల్ యాదవ్ నేడు సీపీఐ పార్టీకి రాజీనామా చేసి గొంగిడి మహేందర్ రెడ్డి ఆయన నివాసంలో బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. 9వ వార్డు కౌన్సిలర్ దండబోయిన అనిల్ యాదవ్ తన అనుచరులు అభిమానులతో ముందుగా పాతగుట్ట నుండి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసానికి కోలాటాలతో, డప్పు చప్పులతో, 200బైకులతో ర్యాలీగా వచ్చారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ నేను కేసీఆర్ చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడను అయ్యి ఈ పార్టీలోకి నా ఇష్టపూర్తిగా వచ్చానని సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు 9వ వార్డు కౌన్సిలర్ దండబోయిన అనిల్ యాదవ్ అలాగే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గొంగిడి సునీత కు భారీ మెజారిటీ తన వార్డు నుండి ఇప్పిస్తానని సభాముఖంగా అన్నాడు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 9వ వార్డు నుండి సుమారు 300 మంది చేరినారు దండ బోయిన అనిల్ యాదవ్ 9వ వార్డు కౌన్సిలర్ సిపిఐ, గుండాల మండలం మాసంపల్లి గ్రామం నుండి 100 మంది, ఎలిపెద్ది లక్ష్మారెడ్డి ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు, ఉదయ్ యాదవ్ ఉపాధ్యక్షులు అట్లా వంశీ ప్రధాన కార్యదర్శి, వీరారెడ్డి గ్రామం నుండి 100 మంది పైసా మల్లికార్జున్ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు, కీసరి



నరసింహులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మెట్టు కొనక్క రెడ్డి కాంగ్రెస్ నాయకులు, ప్రవీణ్ యూత్ కాంగ్రెస్, నరేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రేమ్ కుమార్ ఉపాధ్యక్షులు, తదితరులు చేరి నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి రామచంద్రారెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్, పల్లెపాటి సత్యనారాయణ, పి.శ్రీధర్ గౌడ్, శిఖ శీను, పాపట్ల నరహరి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.